ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯನಿರ್ಣಯ ಮಂಡಲಿ

6ನೇ ಅಡ್ಡ ರಸ್ತೆ, ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560003

**KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD**

Malleshwaram, Bengaluru-560003

2025-26 ರ ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಮಾದರಿ ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆ

# S. S. L.. C MODEL QUESTION PAPER-2025-26

ವಿಷಯ: ಪ್ರಥಮ ಭಾಷೆ - **ತೆಲುಗು**

## Subject : First Language – TELUGU

**ಸಮಯ : 3 ಗಂಟೆ 15 ನಿಮಿಷಗಳು ]** **ವಿಷಯದ ಕೋಡ್: 04-L**

**ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100 ]** **Subject Code : 04-L**

**CCE-RF : ಶಾಲಾ ವಿದ್ಯಾರ್ಥಿಗಳು / Regular Fresh**

---

విద్యార్థులకు సాధారణ సూచనలు :

1. ఈ ప్రశ్నపత్రిక 45 ప్రశ్నలు కల్గియున్నది.

2. ప్రశ్నలకు ఎదురుగా ఇవ్వబడిన సూచనలను అనుసరించండి.

3. కుడివైపు మార్జిన్లో ఇవ్వబడిన అంకెలు ప్రశ్నలకు కేటాయించబడిన గరిష్ఠ అంకములు/మార్కులను సూచించును.

4. ప్రశ్నపత్రికకు జవాబు రాయుటకు కేటాయించిన గరిష్ఠ సమయాన్ని ప్రశ్నపత్రిక పైభాగంలో సూచించడమైనది. అందులో ప్రశ్నపత్రిక చదవటానికి కేటాయించిన 15 నిమిషాల సమయం కూడా కల్గియున్నది.

I క్రింది ప్రశ్నలకు నాలుగు జవాబులు ఇవ్వబడినది .అందులో సరైన జవాబును ఎన్నుకొని క్రమాక్షరంతో పాటు రాయండి? 6 X 1=6

1) అత్యద్భుతం- ఇది ఈ సంధి అగును

ఎ)గుణ సంధి బి)సవర్ణదీర్ఘ సంధి సి)వృద్ధి సంధి డి) యణాదేశ సంధి

2) చరణముద్రలు ఇది ఈ సమాసమగును

ఎ) ద్విగు సమాసము బి)తత్పురుష సమాసము సి)ద్వంద్వ సమాసము డి ) కర్మధారయ సమాసము

3) నందన -ఇది ఈ గణ మగును

ఎ) మ గణం బి) భ గణం సి) త గణం డి) న గణం

4) చేతన్ ,చేన్, తోడన్ ,తోన్ -ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు

ఎ) తృతీయా బి)చతుర్థి సి) పంచమీ డి)షష్ఠి

5) మహాభారతంలోని భాగాలను ఇలా పిలుస్తారు

ఎ) కాండలు బి) స్కంధములు సి)పర్వములు డి) సర్గలు

6) మిక్కిలి, చేయి, తొండము-లకు నానార్థములు ఇచ్చు పదం

ఎ) వరం బి)నరం సి)సరం డి)కరం

II క్రింది వానికి పద సంబంధాలను రాయండి 4 X 1 =4

7) ఆ, ఈ, ఏ,లు -త్రికములు;ఇ ,టి, తి, లు--------

8) ప్రయోజనం X నిష్ప్రయోజనం; వివేకం X ----------

9) స్థిరం-తిరం ; కుడ్యం - ----------

10) గంధం =సువాసన ;తృణము= --------

III క్రింది వానికి ఒక వాక్యంలో జవాబులు రాయండి 7 x 1=7

11) బ్రహ్మపుత్రి ఎవరు?

12) చంద్రకేదారంలో చీకటి ఏమి చేసింది?

13) ఎలాంటి భూషణం నిజమైన భూషణం?

14) కల్పనా చావ్లా తల్లిదండ్రులు ఎవరు?

15) వాణిజ్యవేత్త ఎలాంటి వాడు?

16) యువకులు ఏ లక్షణాలకు ప్రతీకలు?

17) తండ్రి కోసం తన యవ్వనాన్ని ధార పోసినది ఎవరు?

IV క్రింది వానికి మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి. 10 X 2=20

18) గంగా తుంగలో ఏ విధంగా సమాన గౌరవాన్ని పొందాయి?

19) చీకట్లు లోకానికి ఏ విధంగా అందాన్ని గూర్చాయి?

20) కుంతీదేవి ఎలాంటి పుత్రులను కన్నది?

21) కణ్వుడు ఎలాంటి తపస్వి?ఆయన ఏ పాశాన్ని తెంచుకోలేకపోయాడు?

22) ఏ ఏ విషయాల యందు మిత  వ్యయాన్ని పాటించాలి?

23) ఆదాయ సేకరణ అనగా ఏమిటి?

24) సాహిత్య కళాభిజ్ఞతను ఎలా పొందవచ్చు?

25) తెలుగువారి జీవితంలో ఏవి తొంగి చూస్తూ ఉంటాయి?

26) ఎంతో గొప్ప సంస్కృతి సాంప్రదాయం ఉన్న దేశం  మనదని ఎలా చెప్పగలవు?

27) సూరన కవితా లక్షణము లేమిటి?

V  క్రింది కవి, కాలం, రచన మరియు బిరుదాదులను తెలపండి. 2 x 3=6

28) దేవులపల్లి రామానుజరావు

29) ఎఱ్ఱా ప్రెగ్గడ

VI  క్రింది పద్యపాదమునకు గురు లఘువులు గుర్తించి గణవిభజన చేసి  లక్షణాలను తెలపండి

1 x 3=3

30) ఆకాశమ్మది చీకటిల్లు శశి తారార్కావలుల్ మిన్గురుల్

VII  క్రింది అలంకారమును వివరించండి 1 X 3=3

31) అయ్యె నిమిష నది రత్నాకరమున కేగెడు భంగిన్

VIII  క్రింది వానిలో ఏదేని ఒక సామెతను వివరించండి 1 X 3=3

32) కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ

(లేదా)

పేదవాని కోపం పెదవికి చేటు

IX  క్రింది సందర్భములను వివరించండి 6 X 3=18

33) పటు దుష్ట భాషలు వర్జింపవలదు

34) మీరెల్ల నా చేతిలోని వార చెప్పనేల

35) ఎవడింక వదిలింపగననో పెడు మోహ బంధముల్

36) సన్మాన వేదిక సంతాప వేదికగా మారింది

37) కంబార గారి విశిష్ట సాహితీ  ప్రతిభను రూపొందించింది

38) దేశభాషలందు తెలుగు లెస్స అను నానుడి ఎరుగరా!

X  క్రింది పద్యానికి సారాంశాన్ని రాయండి 1 X 4=4

39) ఓహో  కృషివల! ఓ కష్టజీవి!

పడు దున్ని వేయుమా పల్లేరు పొదలు!

పరికించి తీయుమా మెరక పల్లములు!

పండించి తీయుమా గుండె పండుగలు

XI క్రింది పద్యానికి పాదభంగం లేకుండా రాయండి 1 X 4=4

40) చదువది ఎంత కలిగిన-------------------భాస్కరా

(లేదా)

తనకు గాని ధనంబదేల---------------- ఈశాన సోమేశ్వరా!

XII క్రింది ప్రశ్నలకు 8 లేదా 10 వాక్యాలలో జవాబులు రాయండి 2 X 4=8

41) వాత్సల్యం పాఠ్యభాగ సారాంశం రాయండి

(లేదా)

ఆవు దూడకు చెప్పిన హితవచనాలను తెలపండి

42) కలహ కారణం పార్టీ ఆధారంగా భీముని వృత్తాంతాన్ని వివరించండి

(లేదా)

భీముని చంపడానికి దుర్యోధనుడు చేసిన ప్రయత్నాలను వివరించండి

XIII. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి దిగువున ఇచ్చిన ప్రశ్నలకు జవాబును రాయండి 1x 4=4 (2+2)

43) శరీరం పసితనం నుంచి కుర్రతనానికి మార్పు చెందుతున్నప్పుడు వ్యక్తిత్వం వికసిస్తుంది .తమకు ఇష్టమైన అంశాన్ని ఎంచుకొని గురు సమక్షంలో విద్యార్థులు చేస్తూ ఉన్నత లక్ష్యం ఏర్పరుచుకునే దశ అది.ప్రపంచంలో ఏదైనా సాధించగలం అన్న దృఢవిశ్వాసంతో సముద్రమంతా విశాలమైన భావాలతో ఆకాశమే హద్దుగా సాగే ఎగిసిపడే అల లాంటి వయసు అది. వాల్మీకి రాముడు ప్రశాంతతతో కూడిన హుందాతనాన్ని పోతన కృష్ణుడి అల్లరి చేష్టలను చదువరుల కళ్ళకు కట్టి మనసున నాటిన వయసది.

ప్రశ్నలు:

అ) వ్యక్తిత్వం ఎప్పుడు వికసిస్తుంది?

ఆ) కృష్ణుడి అల్లరి చేష్టలను తెలుగువారి గుండెల్లో రాసినది ఎవరు?

XIV. క్రింది వానిలో ఒక లేఖ గురించి రాయండి 1 X 5=5

44) మీ గ్రామానికి విద్యుత్ కొరత సమస్యను పరిష్కరించమని కోరుతూ సంబంధిత అధికారికి లేఖ రాయండి

(లేదా)

ఇటీవల నీవు చూసిన విహారయాత్ర విశేషాలను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

XV. క్రింది వానిలో ఒక దానికి 15 వాక్యాలు మించకుండ వ్యాసం రాయండి 1 X 5=5

45) బాల కార్మిక వ్యవస్థ -నిర్మూలన

(లేదా)

జాతీయ సమైక్యత

-----------#-------------

Karnataka State Board

SSLC Examination

**Model Answers 2026**

ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯನಿರ್ಣಯ ಮಂಡಲಿ

6ನೇ ಅಡ್ಡ ರಸ್ತೆ, ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು - 560003

KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD

Malleshwaram, Bengaluru-560003

2025-26 ರ ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಮಾದರಿ ಪ್ರಶ್ನೆಪತ್ರಿಕೆ

S. S. L.. C MODEL ANSWER PAPER-2025-26

ವಿಷಯ:ಪ್ರಥಮ ಭಾಷೆ - ತೆಲುಗು

# Subject: First Language - TELUGU

ಸಮಯ : 3 ಗಂಟೆ 15 ನಿಮಿಷಗಳು ]. ವಿಷಯದ ಕೂಡ :04-L

ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100. Subject Code: 04-L

CCE-RF : ಶಾಲಾ ವಿದ್ಯಾರ್ಥಿಗಳು / Regular Fresh

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
| --- | --- | --- |

I. సరైన జవాబును ఎన్నుకొని రాయడం:

(ప్రతి జవాబుకు ఒక మార్కు) 6X1=6

1. (డి) యణాదేశ సంధి.

2. (బి) తత్పురుష సమాసము

3. (బి) 'భ' గణం

4. (ఎ) తృతీయా

5. (సి) పర్వములు

6. (డి) కరం

## II. పద సంబంధాలు రాయడం: (ప్రతి జవాబుకు ఒక మార్కు).

4×1=4

7. ఔపవిభక్తికములు

8. అవివేకం

9. గోడ.

10. గడ్డి.

## III. ఒక వాక్యంలో జవాబులు రాయడం: (ప్రతి జవాబుకు ఒక మార్కు).

7X1=7

11. బ్రహ్మపుత్రి పంపా దేవి.

12. చంద్రకేదారంలో చీకట్లు జింక లాగా తిరిగాయి.

13. శీలమే నిజమైన భూషణం.

14. కల్పనా చావ్లా తల్లిదండ్రులు సంయోగిత, బనారసిలాల్ చావ్లాలు.

15. వాణిజ్యవేత్త ఆదాయాన్ని పెంచేవారుగాను, సొంత ఉద్యోగం చేసుకునేవారుగాను ఉంటారు.

16. యువకులు తీరని దాహానికి, నిరంతర చైతన్యానికి, అభ్యుదయానికి ప్రతీకలు.

17. తండ్రి కోసం తన యవ్వనాన్ని ధార పోసినది పూరుడు.

## IV. మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయడం:

(ప్రతి జవాబుకు రెండు మార్కులు). 10X2=20

18. గంగా స్నానం పాపాలను పోగొట్టుతుంది. తుంగ పానం కూడా పాపాలను తొలగిస్తుందని అంటారు.

ఇలా గంగా తుంగా నదులు రెండూ సమానంగా గౌరవ పాత్రలు .

19. చీకట్లు లోకానికి అందాన్ని చేకూర్చాయి, చంద్రముఖి ముఖం మీద కస్తూరి బొట్టు పెట్టాయి. స్త్రీ కనుబొమ్మలనే విల్లుకు బాణాన్ని తొడిగాయి. స్త్రీబంగారు చెక్కిలి మీద ఆగరు చుక్క పెట్టాయి. వెండి కొండమీద మబ్బు లాగా కనిపించాయి. ఆదిశేషుని మీద విష్ణువు లాగా పడుకున్నాయి.

20. కుంతీదేవి సర్వలోకములో నిర్మలమైన నిత్య కీర్తి, భుజబలం, కలిగిన మహా పరాక్రమవంతులైన పుత్రులను కన్నది.

21 . కణ్వుడు ముని శ్రేష్టులలోనే, ఇంద్రియాలను జయించిన తపస్వి.

అతడు శకుంతలపై తనకున్న ,ప్రేమ బంధాన్ని పెంచుకోలేకపోయాడు

22. ఈ విషయాల యందు మితవ్యయాన్ని పాటించాలి.

1. ధనము.
2. ఆహారము.
3. వస్త్రము.
4. విశ్రాంతి.
5. సమయము.
6. శక్తి.
7. భాషణం.
8. భూషణం.

23. ఆదాయ సేకరణ స్వయం ఉపాధి విధానంలో మొదటి దశ.ఈ దశలో వ్యక్తులు తమ పరిధిలో ఆదాయాన్ని ఉత్పత్తి చేసుకుంటారు. ఇందు కోసం కొంత సమయాన్ని, వెచ్చించడమో, లేదా తాత్కాలిక ప్రాతిపదికపై పనిచేయడమో జరుగుతుంది.

24. ఆలోచన బలాన్ని పుంజుకోవాలంటే, నిదానమైన మంచి పునాదుల మీద సాహిత్యాభిరు చి పెరగాలి. ప్రాచీన ఆధునిక భావనలకు వడపోతగా తయారైన పద్య గద్య సంకలన గ్రంథాలను తరచూ చూస్తూ, వీలైతే కొన్నిటిని కంఠస్థం చేయాలి. ఈ కృషి వల్ల ఎవరికి వారు సాహిత్య శిల్ప కళాభిజ్ఞతను తమకు తెలియకుండానే పొందగలరు.

25. తెలుగువారి జీవితంలో తొంగి చూచినచో కళా సౌందర్యమునకు ఆట పట్టైనఘట్టములు గోచరించును. ఈ ఘట్టములు రైతు సాంస్కృతిక జీవితమునకు ప్రతిబింబములు. మతము, కళ ఈ రెండును రైతు సాంస్కృతిక జీవితమునకు ప్రధాన ప్రాతిపదికలు.

26. ఎంతో గొప్ప సంస్కృతీ సంప్రదాయాలు ఉన్న దేశం మనది. ఎందుకన గా తండ్రి మాట కోసం అడవులకు వెళ్లిన రాముడు, తండ్రికోసం తనయవ్వ నాన్నే ధార పోసిన పూరుడు , తల్లిదండ్రుల సేవకై తన జీవితాన్నే అంకితం చేసిన శ్రవణ కుమారుడు, తండ్రి సుఖం కోసం జీవితాంతం బ్రహ్మచారిగా గడిపిన భీష్ముడు. ఇలా ఎందరో ఆదర్శమూర్తుల పవిత్ర చరిత్రలు రక్త గతమైపోయిన సంస్కృతి మనది.

27. చలువ గల వెన్నెలలకు సౌరభమును, కప్పురపు పలుకులకు కోమలతయు, మందా నిలమునకు మధురతయు కలిగిన నెంత ఆనందదాయకములో అట్లే సూరన పలుకులు అంతా ముదావాహములు.

## V. కవి, కాలం, రచ నాదులను రాయడం: 2x3=6

28. రచయిత: శ్రీ దేవులపల్లి రామానుజ రావు

జననం: 26--8--1917 న వరంగల్లులో జన్మించారు.

రచనలు: పచ్చతోరణం, నవ్య కవితానీరాజనం, వ్యాస మంజూష మొదలగునవి.

విశేషాలు: ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శిగా చాలా కాలం పనిచేశారు.

29. కవి: ఎర్రాప్రెగ్గడ

కాలం: 14 వ శతాబ్దం.

రచనలు: భారతారణ్య పర్వశేషం, రామాయణం, నృసింహ పురాణం, హరివంశం మొదలగునవి.

బిరుదములు: శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు.

ఆస్థానం: ప్రో లయ వేమారెడ్డి ఆస్థానం.

విశేషంశాలు: కవిత్రయములో ఎర్రన మూడవ వాడు.

## VI. పద్య పాదమునకు గురులఘువులు గుర్తించి గణవిభజన చేసి లక్షణాలను రాయడం: 1X3=3

మ స జ స త త గ

UUU I I U IU I I I U UU I. U U I U

30. ఆకాశ | మ్మది చీ|కటిల్లు| శశి తా|రార్కావ|లుల్ మిన్గు|రుల్.

లక్షణములు:

1. పై పాదము నందు మ , స ,జ , స , త , త , గ అను
   గణము లున్నవి.
2. ప్రతి పాదము నందు 19 అక్షరములు గలవు.
3. 1-- 13వ అక్షరము యతి స్థానము.
4. ప్రాస నియమము కలదు.
5. పై పాదము" శార్దూలం" కు చెందినది.

VII. అలంకారమును వివరించడం: 1X3=3

31. ఉపమేయం : మునిభామలతో కూడిన శకుంతల

ఉపమానం : అలలతో కూడిన గంగ.

ఉపమావాచకం : భంగి.

సమానధర్మం : కదలిపోవడం.

ఉపమానోపమేయములకు మనోహరమైన పోలికను చెప్పడమైనది కాబట్టి ఇది 'ఉపమాలంకారం.'

VIII. సామెతను వివరించడం: 1X3=3

32. నిర్వచనం: సామెత "సామ్యత "అను పదం నుంచి పుట్టింది. ఒక జాతి సంస్కృతికి అద్దం పట్టేవే సామెతలు. సామెత అనగా ఒక పిండి తార్దాన్ని కొద్ది మాటల్లో చెప్పడం. చెప్పదలచుకున్న భావాల్ని, అభిప్రాయాలను , సంక్షిప్తంగా, సూటిగా శ్రోత మనస్సుకు హత్తుకునేటట్లు చెప్పడంలో సామెతలకు సాటి అయినది మరొకటి లేదు.

ఉదా: కడవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ.

వివరణ:  గుమ్మడికాయకూరగాయలలో పెద్దది. ఐనా కత్తి పీటతో దానిని తరగటం సులభమే. అలాగే, బయటి వారిలో ఎంత పేరుప్రతిష్టలు సంపాదించినా ఇంట్లో వారు చనువుగాను కొన్ని సందర్భాలలో చులకనగాను చూస్తారు. అలాంటి సమయంలో ఈ సామెత చెప్తారు.

(లేదా)

నిర్వచనం: సామెత సామెత అను పదం నుంచి పుట్టింది.ఒక జాతి సంస్కృతికి అద్దం పట్టేవే సామెతలు. సామెత  అనగా ఒక పిండి తార్ధాన్ని కొద్ది మాటల్లో చెప్పడం. చెప్పదలచుకున్న భావాల్ని, అభిప్రాయాలను  సంక్షిప్తంగా, సూటిగా శ్రోత మనస్సుకు హత్తుకునేటట్లు  చెప్పడంలో సామెతలకు సాటి అయినది మరొకటి లేదు.

ఉదా:  పేదవాని కోపం పెదవికి చేటు.

వివరణ: పేదవాడికి,అంటేడబ్బు,అధికారం,లేదాబలం లేని వ్యక్తి,కోపాన్ని ప్రదర్శించడం వల్ల  ఎటువంటి ఉపయోగం ఉండదు. అతను కోపాన్ని వ్యక్తపరిచినప్పటికీ, అది కేవలం అతని  పెదవులకే పరిమితం అవుతుంది.

1X.  సందర్భములను వివరించడం: 6X3=18

33.  పరిచయం: ఈ వాక్యము  గోనబుద్ధారెడ్డి రచించిన త్రి జటా స్వప్నం పాఠంలోనిది.

సందర్భం: త్రిజటా రాక్షస స్త్రీలతో  పలుకుతున్న  సందర్భంలోనిది.

వివరణ: రావణుని మరణం, రఘు రాముని విజయం ఏ విధంగా చూచిన జరగటం తథ్యం. అందువల్ల మీరు సీతమ్మను కఠినమైన మాటలతో బాధ పెట్టకండి  అని తెలుపుట యే దీని వివరణ.

34. పరిచయం: ఈ వాక్యము పింగళి సూరన రచించిన విన్నపం
పాఠం లోనిది.

సందర్భం : వజ్ర నాభుడు ఇంద్రునితో పలుకుతున్న సందర్భం లోనిది.

వివరణ: వజ్ర నాభుడు ఇంద్రుడిని రాజ్యాన్ని వదిలి
నీవెక్కడికైనా వెళ్ళిపో! ఇలా చేయకపోతే ,
ఓ ఇంద్రా! ఇదిగో మీరంతా నా చేతిలోని
మనుషులు అని తెలుపుటయే దీనివివరణ.

35. పరిచయం: ఈ వాక్యము పిల్లలమర్రి పిన వీరభద్రుడు
రచించిన మమకారం పాఠంలోనిది.

సందర్భం: కవి పాఠకులకు తెలుపుతున్న సందర్భములోనిది.

వివరణ: ఇంద్రియాలను జయించిన కండుకే శకుంతలపై.
మధురమైన పెంచిన ప్రేమ బాధించింది, ఇక
సామాన్య మానవుడు మోహబంధాల్ని ఎలా
వదలించుకోగలడు. అనితెలుపుటయే దీని వివరణ.

36. పరిచయం: ఈ వాక్యము కల్పనా చావ్లా పాఠంలోనిది.

సందర్భం: కల్పనా చావ్లా జీవిత విశేషాలను పాఠకులకు
తెలుపుతున్న సందర్భంలోనిది.

వివరణ,: ఫ్లొరిడాలోని కెనడీ అంతరిక్ష కేంద్రం చేరుకోవాల్సిన
కొలంబియా ఆకాశం లోనే ముక్కలు ముక్కలైంది.
అంతరిక్ష యాత్రికుల కోసం ఏర్పాటు చేయబడిన
సన్మాన వేదిక సంతాప వేదికగా మారిందని
తెలుపుటయే దీని వివరణ.

37. పరిచయం: ఈ వాక్యము డా. చంద్రశేఖర కంబార పాఠంలోనిది.

సందర్భం,: డా. చంద్రశేఖర కంబార గారి సాహితీ ప్రతిభను గురించి పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది.

వివరణ : చిన్నతనంలో తల్లి నోట విన్న జానపద గీతాలు , ఊళ్లోప్రదర్శించే బయలాటలు, లావని గీతాల ఆలాపన కంబార మనసులో చెరగని ముద్ర వేసాయి. ఇలాంటి స్వచ్ఛమైనసమృద్ధమైన,గ్రామీణవాతావరణం కంబార విశిష్ట సాహితీ ప్రతిభను రూపొందించింది అని తెలుపుటయే దీని వివరణ.

38. పరిచయం: ఈ వాక్యము డా. అంతటి నరసింహం రచించిన భువన విజయము పాఠం లోనిది.

సందర్భం: శ్రీకృష్ణదేవరాయలు అయ్యల రాజు రామభద్రుడితో పలుకుతున్న సందర్భంలోనిది.

వివరణ: రాయలు సంస్కృత కవులు, గీర్వాణ భాషను ఎక్కువగా అభిమానింతురు అని రామభద్రుడుపలికినందుకు దేశభాష లందు తెలుగే లెస్సయని రాయలు తెలుపుటయే దీని వివరణ.

## X. పద్యానికి సారాంశం రాయడం: 1X4=4

39. ఓ కష్టజీవి! జగాన్నంతటిని కాల్చివేసే మండుటెండలగున్న మామిడి చెట్లు గొడుగు పడతాయి. చిగుళ్ళు విసనకర్రలై చల్లటి గాలి విస్తాయి.

XI. పద్యాన్నిరాయడం: 1X4=4

40. చదువది యెంత గల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా
చదువు నిరర్థకంబు గుణ సంయుతు లెవ్వరు మెచ్చరెచ్చటం
బదునుగ మంచి కూర నలపాకము చేసిననైననందు నిం
పదవెడు నుప్పు లేక రుచి పుట్టగ నేర్చు నటయ్య భాస్కరా!

(లేదా)

తనకున్ గాని ధనంబదేల? ముదిమిన్ దన్ బ్రోవగా లేని నం
దనుడేలా? తరిరాని వాన మరి రాదానేల? కష్టస్థితిన్
గనరాకుండిన బంధువేల? సమయానన్ జేతికిన్ జిక్కునన్
తృణమే మేరుసమంబు గాదె! గిరిశా! యీశాన సోమేశ్వరా !

XII. ఎనిమిది లేదా పది వాక్యాలలో జవాబులు రాయడం: 2X4=8

41. అడవిలో గడ్డిమేస్తున్న ఆవును చంపడానికి పులి వస్తుంది. అప్పుడు ఆవు నా బిడ్డకు పాలిచ్చి వస్తాను అని చెప్పి దానికి మాటిచ్చి పులి దగ్గర అనుమతి తీసుకొని దూడకు పాలిస్తూ ఇలా అలోచిస్తుంది. తాను పులికి ఆహారమైతే తల్లి లేని తన బిడ్డడు ఎలా కష్టాలను ఎదుర్కొంటాడోనని అనుకొని ఆ ధేనువు తన బిడ్డను పిలిచి, ఓ నాయనా! నిన్నుకని ఇన్ని దినాలుగా పాలిచ్చి పెంచాను.

అప్పుడు ఆవు నా బిడ్డకు పాలిచ్చి వస్తాను అని చెప్పి దానికి మాటిచ్చి పులి దగ్గర అనుమతి తీసుకొని దూడకు పాలిస్తూ ఇలా అలోచిస్తుంది. తాను పులికి ఆహారమైతే తల్లి లేని తన బిడ్డడు ఎలా కష్టాలను ఎదుర్కొంటాడోనని అనుకొని ఆ ధేనువు తన బిడ్డను పిలిచి, ఓ నాయనా! నిన్నుకని ఇన్ని దినాలుగా పాలిచ్చి పెంచాను.

నీకు నాకు ఈ దినంతో ఋణం తీరిపోయింది. ఇకపై నన్నెప్పుడూ గుర్తుకు తెచ్చుకోకు. నాపై ఆశలు వదులుకో. పొలంలో ఒంటరిగా తిరగాడవద్దు. ఇంటికి తొందరగా రమ్ము. పొడిచే గోవుల వెంబడి వెళ్ళవద్దు. గుంపులో దూరి కలబడ వద్దు అని ఆవు దూడకు  కొన్ని హిత వచనాలు చెప్పింది.

తల్లి మాటలు విని దూడ అమ్మా! ఇది యేమి ? ఇలా మాట్లాడుతున్నావు అని అడగగా ఆవు తనకు పులికి మధ్య జరిగిన వృత్తాంతాన్ని దూడకు చెప్పింది. అది విని దూడ బాధ పడి కన్నీటి ధారతో గడగడా వణికింది. అమ్మా! నీవెక్కడికి పోతావు ? నన్ను వదిలి పులికి ఆహారంగా వెళ్తావా! సరే నీవు లేని ఈ బ్రతుకు నాకెందుకు అని వాపోయింది. అప్పుడు ఆవు దూడకు తన చల్లని మాటలతో నచ్చజెప్పి దూడను అక్కడే ఉండేలా చేసి, పులికి ఆహారంగా ఆవు అడవికి వెళ్ళింది.

( లేదా)

అడవిలో గడ్డిమేస్తున్న ఆవును చంపడానికి పులి వస్తుంది.  అప్పుడు అవు నా బిడ్డకు పాలిచ్చి వస్తాను ,అనిచెప్పి దానికి మాటిచ్చి పులి అనుమతి తీసుకుని దూడకు పాలివ్వడానికి వెళ్తుంది.

తల్లి లేని తన బిడ్డడు ఎలా కష్టాలను ఎదుర్కొంటాడోనని ఆ ధేనువు తన బిడ్డను పిలిచి ఓ నాయనా! నిన్ను కని ఇన్ని దినాలుగా పాలిచ్చి పెంచాను. నీకు నాకు ఋణం తీరిపోయింది. ఇకపై నన్నెప్పుడు గుర్తుకు తెచ్చుకోకు. నాపై ఆశ వదులుకో,పొలంలో ఒంటరిగా తిరుగాడ వద్దు. ఇంటికి తొందరగా రమ్ము. పొడిచే గోవుల వెంబడి పోవద్దు. గుంపులో కలబడవద్దు. నూతుల దరుల్లోను, లోతైన చోట్లు ఎంత లేతగడ్డి ఉన్నా ఆశతో దాన్ని మేయడానికి వెళ్ళవదు. అపాయకరమైన జీవులున్న నీటిని తాగటానికి వెళ్ళకు. తామర తూడులోని దారం, గడ్డి పోవ, దూది, భూమిపై ఎగిసిన ధూళి ఎంతో తేలిక. అలాగే తల్లి లేని బిడ్డడన్న చాలా తేలిక అని హితవచనాలు చెప్పింది.

42. భీముడు పాండురాజు కుమారుడు. పాండు కుమారులలో రెండవ వాడు. తండ్రి మరణించుటవలన పెదనాయన ధృతరాష్ట్రుని ఇంట ఉండి అందరి మన్ననలకు భజనములైనారు. భీముడు కొంటె పిల్ల వాడు, బలిష్టుడు, మోటుగాడు. కురు కుమారులను బాల క్రీడలలో పలుమారు పరిభవించి పరిహసించుచుండెడివాడు.జలకేళీవేళలోభీముడు రెండుచంకల క్రింద కౌరవులను పదేసిమందిని ఇరక పట్టుకొని నీట ముంచి, అదిమిపట్టి వదిలి నవ్వెడివాడు. దుర్యోధన దుశాసనులనుపిడుగుల వంటి పిడిగ్రుద్ధులతో మిక్కిలి నొప్పించెడివాడు. కౌరవులు పండ్లకొరకు చెట్టు ఎక్కియుండగా భీముడా చెట్టును బిట్టుగా ఆ తన్నుతో కాయలతో పాటు కౌరవులు జలజల రాలిపడినారు. ఇవన్నీయు పిల్లచేష్టలే కానీ ద్రోహబుద్ధితో చేసినవి కావు.భీమునిఅంతమొందించవలెననిదుర్యోధనుడు కాలకూటము కలిపిన అన్నము భీమునికి వడ్డించగా మృతుడైనాడు. అతనిని గంగలో విసరి వేయడం వలన నాగలోకం చేరి అక్కడ ఆర్యకుడు ఇచ్చిన రసమహిమవలన నాగాయుత బలుడై ఇల్లు చేరుకున్నాడు. దుర్యోధనుని క్రూరత్వము భీముడు అన్నకు తెలిపి అనుమతిస్తే తుదముట్టింతునని అనగా తొందర పడవలదన్న అన్న ఆజ్ఞకుబద్ధుడై కోపముదిగ మ్రింగుకున్నాడు. ధర్మజుని ఆజ్ఞను అనుసరించి ప్రతీకార ప్రయత్నంలకు దిగక కౌరవులతో మా మామూలుగానే మసలు కొను చున్నారు.

(లేదా)

ఒకనాడు, వనభోజనోత్సవం ఒకటి కల్పించి, దుర్యోధనుడే స్వయంగా అందరికీ వడ్డించు వినోద ప్రసంగములతో ఉల్లాసము కల్పించుచు, భీముని మంచి మాటలతో నుబ్బించుచు, నూరించుచు,కాలకూటము కలిపిన అన్న మతనికి వడ్డించినాడు . అతడా కంతముగాభుజించినాడు.విష ప్రభావము వలన మృతుడై నాడు. దుర్యోనుడతని  కాళ్లు చేతులు కట్టించి గంగలో విసరి వేయించినాడు. భీముడు చావక బ్రతికి వచ్చుట కురుపతి ఈర్షాగ్నికాజ్యము పోసినట్లయినది. మరి కొన్నాళ్లకు రహస్యముగా మరలఒకమారు భీమునకు దుర్యోధనుడు విషాన్నము పెట్టించినాడు. ఆర్యకదత్త రసమహిమ వలన భీముని గర్భగోళమున విషము హరించి పోయినది.

XIII. అపరిచిత గద్య ప్రశ్నలకు జవాబులు రాయడం: 1X4=4(2+2)

43. అ) శరీరం పసితనము నుంచి కుర్రతనానికి మార్పు చెందుతున్నప్పుడు వ్యక్తిత్వం వికసిస్తుంది. ఇష్టమైన అంశాన్ని ఎంచుకొని గురు సమక్షంలో విద్యార్థులు చేస్తూ ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొనే దశ అది.

ఆ) వాల్మీకి రాముడు ప్రశాంతతతో కూడిన హుందాతనాన్ని , పోతన కృష్ణుడి అల్లరి చేష్టలను తెలుగువారి గుండెల్లో రాశారు.

XIV. ఒకదానికి లేఖ రాయడం: 1X5=5

44. విద్యానగర్,

తేదీ:27-11-2025.

విద్యుత్ శాఖాధికారి గారు,

విద్యుత్ శాఖాధికారి కార్యాలయం,

గంగావతి కొప్పల జిల్లా ,

గౌరవనీయులైన విద్యుత్ శాఖ అధికారి గారికి ,

సునీత మనవి చేయునది ఏమనగా,

అయ్యా!

సునీత అనే నేను విద్యానగర్ ఉన్నత పాఠశాలలోపదవ తరగతి చదువు తున్నాను.ఈ లేఖ ముఖ్యముగా ఏమంటే,గతనాలుగు రోజులుగా మా ప్రాంతంలోవిద్యుత్ కొరత ఎక్కువగా ఉన్నది. దీనివల్ల మా వీధి ప్రజలు మంచి నీటి సమస్య ఎదుర్కొంటున్నారు మాకు పరీక్షలు దగ్గరలో ఉండటం వల్ల ఎక్కువ సమయం చదువుకి కేటాయించవలసి ఉంది విద్యుత్ కొరత వల్ల మా చదువుకు ఆటంకం కలుగుచున్నది. అలాగే మా పెద్దల పనులకు కూడా అంతరాయం కలుగుచున్నదికాబట్టి మీరు ఈ సమస్య పట్ల శ్రద్ధ వహించితగినచర్యలుతీసుకోవలసినదిగా కోరుతున్నాను.

ధన్యవాదములు.

ఇట్లు,

మీ విధేయురాలు,

సునీత,

విద్యానగర్.

( లేదా )

గుల్బర్గా,

28-11-2025.

ప్రియ మిత్రుడు శంకర,

నేను క్షేమంగా ఉన్నాను. మీరంతా క్షేమమని తలుస్తాను. నేను ఇటీవల ఆగ్రా వెళ్ళివచ్చాను. అక్కడి విశేషాలు వివరిస్తాను ఆగ్రాలో ముఖ్యంగా చూడదగ్గది తాజమహల్ షాజహాన్ దంపతుల పవిత్ర ప్రణయానికి శాశ్వత చిహ్నామే తాజమహల్ దాన్ని చూసి నేను పొందిన ఆనందం అంతా ఇంతా కాదు. అది ఒక ఎత్తైన వేదిక మీద ఉన్న చలువరాతి కట్టడం, దానికి నాలుగువైపులా నాలుగు చంద్రకాంత శిలా స్తంభాలున్నాయి. ప్రధాన భవనం లోపట గోడలు మణులతో చెక్కబడి ఉన్నాయి. యమునా నదీతీరంలో ఉన్న ఆ తాజమహల్ సౌందర్యం చూసి ఆనందించవలసిందే గాని చెప్పడానికి వీలుకాదు. అందుకే ప్రపంచంలోని ఏడు వింతలలో తాజమహల్ కూడా చోటు చేసుకుందని చెప్పవచ్చు. నీవు కూడా అవకాశం దొరికినప్పుడు. తాజమహల్ తప్పక చూడవలసిందిగా కోరుతున్నాను.

నీ ప్రియమిత్రుడు,

ఆర్ శ్రీనివాస్.

కె. శంకర,

తం/పే :సత్యనారాయణరావు గారు,

ఫోర్ట్ రోడ్, గుల్బర్గా

పిన్కోడ్ : 585101

XV. ఒక దానికి వ్యాసము రాయడం: 1x5=5

45. ఉపోద్ఘాత ము: నిరక్షరాస్యత కుటుంబార్థిక పరిస్థితులు కరువు కాటకాల కారణంగా లక్షలాది పిల్లలు చిన్న వయసులోనే కార్మికులుగా చేరుతున్నారని అంతర్జాతీయ కార్మిక నిర్వహణ సంస్థ (ఐ.ఎల్.ఓ )తన సర్వేలో వెల్లడించింది.

ప్రపంచంలో ఏ దేశంలోనూ లేనంతగా భారత దేశంలో బాల కార్మిక వ్యవస్థ ఉందని ఐ. ఎల్ . ఓ నిర్వహించిన సర్వేలో తెలియ చేసింది.

వ్యాస విషయము,: బాల్య దశ అనేది చదువు ఆటపాటల తో ఆనందంగా గడపాల్సిన వయస్సు.కానీ ఈ దశలో పిల్లలను పనిలోకి దింపి వారి బాల్యాన్ని భవిష్యత్తును నాశనం చేయడమే బాల కార్మిక వ్యవస్థ.

నిర్మూలన: బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం పలు సందర్భాలలో చేస్తున్న ప్రకటనలు కేవలంప్రకటనలుగానేమిగిలిపోతున్నాయి. కాబట్టినిర్దిష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేసి అది అమలు జరిగేటట్లు చూడాలి. భారతదేశంలో8.7 కోట్ల మంది బాలలు ఇళ్లలోనూ కర్మాగారాల్లోనూ పొలాల్లోనూ పనిచేస్తున్నారని

"గ్లోబల్ మార్చ్ అగైనెస్ట్ చైల్డ్ లేబర్ "అంతర్జాతీయ సంస్థ పేర్కొంది. కేంద్రం

రాష్ట్ర ప్రభుత్వాలు ప్రమాదకర ఉత్పత్తులు వృత్తులలో పనిచేస్తున్నబాలలను గుర్తించి వారిని పని నుండి తప్పించి నాణ్యమైన విద్య వారికి అందేటట్లు చూడడం. బాల కార్మిక చట్టాన్ని ఉల్లంఘించిన యజమానుల వద్ద నుండి రాబట్టిన ధనంతో బాల కార్మిక సంక్షేమ సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడం.

ముగింపు ,: బాలకార్మికులను కూలివారుగానే చూస్తే వారు కార్మికులుగా మిగిలిపోతారు. వారిలో ఉన్న యోగ్యతను, ప్రతిభను వెలికితీసేందుకు సహకారం అందజేస్తే భవిష్యత్తులో ఒక మంచి నిపుణుడిని అందించేందుకు అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రజలుకూడా|బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బాల కార్మికులను గుర్తించి, వారు చదువుకునేటట్లు ప్రోత్సహించవలసిన బాధ్యత విద్యార్థుల పైన ఉంది.

(లేదా)

ఉపోద్ఘాతం: దేశంలో పుట్టి పెరిగిన వారంతా ఒక జాతి వారని చెప్పవచ్చు. మనది భారతజాతి, భాష, మతం, సంస్కృతి, ఆచార వ్యవహారాలు ఒక్కటైనా, కాకున్నా ఒకే ప్రభుత్వం క్రిందనున్న ప్రజలంతా ఒకే జాతి అని చెప్పవచ్చు. మతాలు వేరయినా, భాషలు, రాష్ట్రాలు వేరయినా జాతి అంతా కలసి ఉండటమే జాతీయ సమైక్యత అంటారు.

వ్యాస విషయం: మన భారతీయులలో కనిపించే దౌర్బల్యం అనైక్యత, మతం పేరిటనో, అధికారాన్ని ఆశించో మన రాజులొకరితో ఒకరు కయ్యాలాడుకొని విదేశీయుల పాలనలో దేశాన్ని పడవేశారు. నేటికీ మన దేశ

ఔన్నత్యాన్ని సహింపలేని విదేశాలున్నాయి. ఆ దేశాలతో మన జాతి సమైక్యతకు భంగం కలిగించే కొన్ని శక్తులు, మన దేశంలోనే ఉండి పొత్తు పెట్టుకొంటున్నవి. అట్టి అవాంఛనీయ శక్తులను తుదముట్టించి మన జాతినంతా ఒకే త్రాటిపై నిలపాలి. మనం ఏ రాష్ట్రం వారమైనా, ఏ భాషను మాట్లాడే వారమైనా మనమందరం భారతీయులమనే మాట మరువరాదు.

కొందరు మత కలహాలు పెంచి వారిలో భేదాలు రెచ్చగొట్టి హత్యలకు, లూటీలకు, గృహదహనాలకు సిద్ధపడుతున్నారు. దీనివల్ల ప్రజలలో ఇతర మతం వారిపై ద్వేషం పెరుగుతుంది. కొందరికి ప్రాంతీయ దురభిమానం, మరికొందరికి తమ భాషలపై మోజు ఎక్కువ. స్వభాషాభిమానం ఉండటం మంచిదే కాని పరభాషపై ద్వేషం ఉండకూడదు. భాషా రాష్ట్రాలుగా విభజించిన తరువాత ప్రాంతీయ దురభిమానాలు పెరిగి నదీ జలాల కొరకు, తమ ప్రాంతాల అభివృద్ధి కొరకు పరస్పరం కలహించుకొంటున్నారు.

ముగింపు:"మన జాతిలో అనైక్యతను పోగొట్టి ఐక్యపరచటానికి ప్రభుత్వం

జాతీయ సమైక్యతా మండలిని స్థాపించింది. భారత జాతి అంతా ఒక్కటే అనిబోధిస్తున్నది.జాతీయసమైక్యతవల్లదేశంఅభివృద్ధిచెందుతుంది.అంతే కాకుండా విదేశాలలో భారతజాతి కీర్తిపతాకలు రెపరెపలాడతాయి.